# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

## మంచిర్యాల
## కుమ్రంభీం ఆసిఫాబాద్

శుక్రవారం 17 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 17, 2023
MANCHERIAL | KUMURAM BHEEM ASIFABAD
పేజీలు : 12 | PAGES : 12


## అడ్డంగా దొరికిన గడ్డం



పోలీసులు పట్టుకున్న నగదు

- డబ్బు సంచులతో చిక్కిన వివేక్ కంపెనీ ఉద్యోగులు
- హైదరాబాద్ నుంచి ద్విచక్రవాహనంపై వస్తుండగా పట్టుకున్న పోలీసులు
- రూ.50 లక్షలు స్వాధీనం.. చెన్నూర్ ఎన్నికల కోసమేనంటూ అంగీకారం
- విప్ సుమన్ ఫిర్యాదు చేసి.. 24 గంటలైనా గడవకముందే బాగోతం బట్టబయలు
- 'హస్తం'లో అయోమయం

.. వివరాలు 11లో

## నేడు జిల్లాకు రామన్న

..2లో



- మంచిర్యాలలో రోడ్‌షో.. జన్నారంలో బహిరంగ సభ
- ఏర్పాట్లు చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు, శ్రేణులు
- విజయవంతం చేసి.. సత్తా చాటేందుకు ప్రణాళికలు



ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన జనం, నమస్కరిస్తున్న సీఎం కేసీఆర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

# కరెంటు కావాల్నా.. కాంగ్రెస్ కావాల్నా..

.. 2, 6-7లో

### ప్రజలారా.. ఆలోచించి ఓటు వేయాలని కేసీఆర్ విజ్ఞప్తి

"కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరంటు సాలంటున్నడు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి రైతుబంధు దుబారా అంటున్నడు. రాహుల్‌గాంధీ ధరణిని బంగాళాఖాతంలో వేస్తామంటున్నడు.. రైతులు, సబ్బండ వర్గాల సంక్షేమానికి 24 గంటల కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ సర్కారు కావాల్నా.. కరెంటును కాటగల్పుతా మంటున్న కాంగ్రెస్ కావాల్నా..' ప్రజలారా ఆలోచించాలి.. అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కోరారు. గురువారం ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభ'ల్లో పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ పాలనలో మతవిద్వేషాలు, గొడవలు, కర్ఫ్యూలు లేవని.. బీజేపీ నాయకులు ఓట్ల కోసం చిచ్చు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఆదిలాబాద్ జిల్లా ప్రగతి రామన్నతోనే సాధ్యమైందని, మంచి వ్యక్తని, ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే నాయకుడని కొనియాడారు. ఆదిలాబా ద్, బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థులు జోగు రామన్న, అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

- ఆదిలాబాద్, నవంబర్ 16(నమస్తే తెలంగాణ)

- కాంగ్రెసోళ్లు రైతుబంధు కూడా వృథా అంటున్నరు..
- రామన్నతోనే ఆదిలాబాద్ గణనీయమైన అభివృద్ధి సాధించింది..
- సాత్నాల ప్రాజెక్టు ద్వారా 20 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది..
- ఐదు దశాబ్దాల పెన్‌గంగ ప్రాజెక్టు స్వప్నాన్ని సాకారం చేశాం..
- ఆదిలాబాద్‌కు వ్యవసాయ, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు ఇచ్చాం..
- గిరిజనేతరులకూ పోడు పట్టాలిస్తాం..
- అధికారంలోకి రాగానే కుప్టి ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం.. కోల్డ్ స్టోరేజీ ప్లాంటు ఏర్పాటు చేస్తాం..
- ఆదిలాబాద్, బోథ్ 'ప్రజా ఆశీర్వాద సభ'ల్లో సీఎం కేసీఆర్

## ఆదిలాబాద్ గులాబీవనం.. బోథ్ బ్రహ్మారథం

### ప్రజా ఆశీర్వాద సభలు బంపర్ హిట్

- వేలాదిగా తరలివచ్చిన శ్రేణులు, ప్రజలు
- కిక్కిరిసిన సభా ప్రాంగణాలు
- సీఎం ప్రసంగానికి జేజేలు
- ఆటాపాటలతో హోరెత్తించిన కళాకారులు
- బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుపై ధీమా